
యడవల్లి హరిప్రసాద్



# కైలాసం గారి కుక్కలు

కుక్కల్ని

నెత్తి నెక్కించుకుని ఒంటికి పులుముకుని ఒళ్లో కూర్చొ బెట్టు కోనంత వరకూ

మనుషులకి వాటి వలన ప్రమాదం లేదు.

పైపెచ్చు సమాజానికి అంతో ఇంతో మేలు చేకూర్చే జంతువే అది.

ఆ వీధిలోని మిగతా ఇళ్లల్లో అడపా దడపా దొంగతనాలు జరిగినా

ఆ కాంపౌండ్‌లో కింద వరకూ దొంగ అనబడే వాడు చొరబడలేదు.

అందుకు కారణం ఆ కాంపౌండ్‌లోని రెండు కుక్కలే.

వాటిన్నీ కైలాసం గారి కుక్కలంటారు ముద్దుగా. అవి దంపతి కుక్కలు.

కైలాసంగారే వాటికి ఆలనా పాలనా. అతనో పత్రికా రచయిత. నలభై ఏళ్ల బ్రహ్మచారి.

అయిదారు కాపురాలుంటాయి. అసలు కైలాం పెట్టే తిండి చాలు. మిగతా వాళ్లూ బాగానే పెట్టుతుంటారు. అందుకు గాను అవి చాలా చాలా విశ్వాసంగా ఉంటాయి. బాగా కాపలా కాస్తుంటాయి.

దొంగలకే కాదు మరో కుక్కకి ప్రవేశం లేదు.

మరో విశేషం ఏంటంటే ఒకరితో మరొకరు కోపంగా వాదించుకున్నా కొట్లాటకి దిగినా అవి వూరుకోవు. అందుకనే ఆ ఇళ్ళల్లో భార్యాభర్తల కీచులాటలు గూడా ఉండవు.

ఒకసారేం జరిగిందంటే-

రోడ్లు తిరిగే ఓ ఆడకుక్క చాటుగా కన్ను గీటింది. మగదానికి తిక్క రేగింది. గేటు దాటింది. అంతే మళ్లీ కన్పించలేదది.

కైలాసం నందు గొందుల్లో కార్పొరేషన్ దొడ్లలో వెదికాడు దాని బొమికలు కూడా అగుపించలేదు.

అప్పటి నుంచీ ఆ కుక్కకి జీవితం పట్ల నిర్లిప్తత కలిగింది. చాలా వేదన. వైరాగ్యం.

ఎలాంటి కుక్కల్నీ దగ్గరకు రానివ్వలేదు. మనుమల

భావాలు దానికి తెలిసినంతగా దాని ఆంతర్యం మనుమలకి తెలిసేది కాదు.

రేజా శునక దేవుడిని ప్రార్థించుకునేది. ఇంక తనకే జన్మావద్దు. త్వరగా తీసుకెళ్లు. మళ్ళీ పుట్టించదలిస్తే కైలాసం సార్ కూర్చొనే కుర్చీగా పుట్టించు అంటూ.

కైలాసం గారు కొందరు యువకులు మేధావులతో రేజువారీ చేసే సమాలోచనల్ని బాగా ఆలకించేది.

తెలిసిన వాళ్లెవరో కొత్తవాళ్లెవరో ఇట్టే పసిగట్టగలవు కుక్కలు. వాటిలో కొన్నయితే ద్రోహచింతన, ద్రోహభావన, దొంగ బుద్ధి గల వాళ్లని క్షణాల్లో చీకట్లో గూడా పసిగట్టేయగలవు.

కైలాసం గారి కుక్క మరింత చురుకైంది.

ఆ వీధిలోని తిమ్మిరి కుక్కల్ని పోకిరి కుక్కల్ని కూడా ఇట్టే పసిగట్టేసి తరిమేయగలదు.

దానివైపు, చూసి కన్ను గీటినా కాలు దువ్వినా అరివీర భయంకరంగా మొరగి చెండాడేయగలదు.

ఆ వీధిలోని మగ కుక్కలకిది నచ్చలేదు.

మీదు మిక్కిలి కొన్ని ఆడకుక్కలకి అస్సలు నచ్చలేదు. అది అంత పవిత్రంగా బ్రతకటమేంటి తాము అర్హమైన వాటికి దాసోహమంటం. ఏంటని గొ గొ లాడాయి.

తమ వద్ద కొచ్చిన మగ కుక్కల్ని ఎగతాళి చేశాయి. రెచ్చగొట్టాయి.

అందుకు మగ కుక్కలన్నీ ఏకమై తమ సత్తా చూపాలనుకున్నాయి.

కానీ సాధ్యం కావడం లేదు.

కైలాసం ఓ తాళం తెచ్చి గేటుకి వేశాడు.

కాలం సాగుతున్నది.

ఆ వీధిలోని ఆడ కుక్కలన్నీ 'కడుపు'తో ఉన్నాయి. ముక్కుతూ మూలుగుతున్నాయి.

కొందరు ఆకతాయి బాబులికి ఇతరుల సెక్స్ చూడటం వల్ల చాలా ఆసక్తి. అందుకే బ్లూ ఫిల్మ్‌లకు అంత డిమాండ్. ఉచితంగా లభ్యమయేది జంతువుల సెక్స్ దృశ్యం. అందులో ప్రతి వీధిలో ఒకానొక సీజన్‌లో పుష్కలంగా కుక్కల రొమాన్స్ సంఘటనలు తటస్థపడుతుంటాయి.

అందుకని కొంధరు కుర్రాళ్ళేం చేశారంటే ఒకానొక అర్థరాత్రి సమయాన ఓ పది కుక్కల్ని ఆ కాంపౌండ్‌లోకి గోడ మీద నుంచి వొదిలారు.

అవి ఒక్కుదుటున చుట్టుముట్టేసినాయి కైలాసం గారి ఆడకుక్కని.

అది ఎంతగా వేడుకున్నా గింజుకున్నా గర్జించినా గూడా ప్రయోజనం లేకపోయింది.

కైలాసం మరియు మిగతా ఇళ్లల్లోని వాళ్ళూ బయటికొచ్చే సరికి

జరగకూడని ఘోరం జరిగిపోయింది.


అతి దారుణంగా సామూహిక రేప్‌కి బలైంది ఆ ఆడకుక్క.

వాటిల్ని తరిమేశారు.

అకృత్యానికి లోనయిన ఆ కుక్క రోదించింది. దాని వేదన ఎవరికీ అర్థం కాలేదు. కైలాసం గూడా దాన్ని తాత్త్వికంగా అవగాహన చేసుకోలేదు.

అది ఆ మరునాడు పోలీస్ స్టేషన్‌కెళ్లింది. దానికేదో పిచ్చిబట్టిందని పోలీసు గారు లాఠీతో బాదాడు.

ఆ తర్వాత కుక్కల డాక్టర్ వద్ద కెళ్లింది. అబార్షన్ కోసం. అతని వద్దకి మహాజాతి కుక్కలు మాత్రమే



టూరిస్ట్ గైడ్: ఈ గుహల్లోని పెయింటింగ్స్ మూడు వేల నాలుగు సంవత్సరాల కిందటివి.
టూరిస్ట్: అంత కచ్చితంగా ఎలా చెప్పగలవు?
గైడ్: మా టీచర్ ఇవి మూడు వేల సంవత్సరాల క్రిందటివని చెప్పాడు. ఆయనీ విషయం చెప్పి నాలుగేళ్ళయింది.
-మురళీకృష్ణ ఏదులగూడెం

వస్తుంటాయి. సామాన్య జాతికి చెందిన ఈ అసామాన్య శునకాన్ని ఆయన సరిగా పట్టించుకోలేదు. బూజుపట్టిన ఓ రొట్టె ముక్క విసిరేశాడు.

నిరాశతో తిరిగొచ్చేసి కైలాసంగారింటి ముందు కూర్చొంది. ఎలాంటి ఆందోళన లేదు. ఆవేదన లేదు. దుఃఖం లేదు సంతోషమూ లేదు. అయితే ఒకే ఒక లక్ష్యం!

అది తిండికోసం పెద్దగా పాకులాడటం లేదు.

ఏదీ లేకుంటే కైలాసంగారి రాతప్రతి ముక్కలు ఉండనే ఉన్నాయి.

దాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకోవటం లేదు.

కైలాసం తన ఆలోచనల్లో తన చర్చల్లో తానున్నాడు.

దానికి పిల్లలు పుట్టాయి. విచిత్రంగా వాటికి పులి గోళ్ళు పుట్టాయి. చాలామందికి ఆశ్చర్యం. వాటిని తీసికెళ్ళి పెంచుకోవాలనుకున్నారు.



రామరావు అడిగాడు ఒక జ్యోతిష్యుడిని నాకు ఉద్యోగం ఎప్పుడు వస్తుంది? అని.
నెల రోజుల్లో చెప్పాడా జ్యోతిష్కుడు.
'మరి ప్రమోషన్ ఎప్పుడు వస్తుంది..?'
'వారం రోజుల్లో'
ఇ. రాజారెడ్డి [పెనుగొండ]

కానీ అవి వెళ్ళ నిరాకరించాయి. బలవంతంగా తీసికెళ్ళినా మరల తల్లి దగ్గరకొచ్చేస్తున్నాయి.

అవి పాల కోసం పెరకటం లేదు తల్లి కుక్కని. అంతే కాదు అవి పెద్దవుతున్న దశలోనూ ఇళ్ళల్లో దూరి దొంగ తిండి తినటం లేదు.

మరో విశేషం అవి జంతు సంస్కృతికి విరుద్ధంగా ఓ విషయంలో ప్రవర్తిస్తున్నాయి. అంటే తల్లి కుక్కని మాతృదేవిగానే భావిస్తున్నాయి.

కాలం గడుస్తున్నది.

దేశంలో చాలా ఘోరాలు జరుగుతున్నాయి. అన్నదమ్ములూ తండ్రీకొడుకులూ బద్ధ శత్రువుల్లా తయారవుతున్నారు. స్వార్థం, దోపిడీ.

పట్టపగలే రోడ్లో యువతి ఒంటరిగా నిలబడ లేకున్నది. మత కలహాలు కుల తగాదాలు.

పసిపిల్లల్నే దారుణంగా రేప్ చేస్తున్నది శవ సంస్కృతి.

ఈ సమస్యల్ని ఎలా పరిష్కరించాలో

మేధావులకి, రచయితలకి, రాజకీయ నాయకులకీ, ప్రభుత్వాలకీ బోధపడటం లేదు.

అతనే దోపిడీ చేస్తున్నాడు రేప్ చేస్తున్నాడు, దగా చేస్తున్నాడు. వాడే కమిటీని వేస్తున్నాడు, వాడే అందులో సభ్యుడిగా ఉన్నాడు.

ఆనాటి రాత్రి.

దొంగలు దూరే వేళ అదమరచిన దిక్కులేని శీలాన్ని కామాంధులు కాటేసే సమయాన చీకటి తప్పులు జరిగే క్షణాల్లో

భయంకరమైన శబ్దం.

గుండెలరచేతుల్లో పెట్టుకుని లేచారు జనం. చీకటి. లైట్ వెల్గించాలన్న స్పృహ లేదు.

కోటి పిశాచాలు శతకోటి భూతాలు కోటానుకోట్ల బ్రహ్మ రాక్షసులు

ఒక్కపెట్టున రోదిస్తున్న శబ్దం.

హాహాకారాలు

కేకలు నిస్సహాయ స్వరాలు.

ఏమి జరిగిందో?

ఏం జరుగుతున్నదో??

ఏం జరగనున్నదో???

అన్ని ఇళ్ళల్లోనూ లైట్లు వెలుగుతున్నాయి.

జనం ఎక్కడివాళ్ళు అక్కడే నిలబడున్నారు.

ఎవ్వరి నోటా మాట పెగలటం లేదు.

మొహాల్లో భయానక ఆశ్చర్యం.

బీభత్సపూరిత అద్భుతం.

ఆహ్లాదపూరిత విధ్వంసం.

ఆ వీధిలోని మిగతా అన్ని కుక్కలూ -

ఎక్కడివక్కడే గుట్టలుగా పడిపోయున్నాయి.

వాటి ఒంటినిండా గాయాలు. రక్తం. కొన్ని చచ్చిపోయాయి. మరికొన్ని కొన ఊపిరితో గుటకలేస్తున్నాయి.

కుక్కల కొట్లాట అంటే 'అందుకోసం' ఆసక్తిగా వచ్చిన ఆ కొందరు ఆకతాయిల ఒళ్ళంతా గాయాలు. కత్తులూ కటార్లు తెచ్చేందుకు వాళ్ళు పారిపోతున్నారు.

రోడ్లో విజయగర్వంతో అటూ ఇటూ తిరుగుతున్నాయి కైలాసంగారి ఆడకుక్క సంతానం అనబడే ఆయన కుక్కలు? సంతృప్తిగా మొరుగుతున్నదా ఆడకుక్క.

కైలాసంకి అప్పుడర్థమయిందేమో రోడ్డెకొచ్చి వాటికో సెల్యూట్ చేశాడు.